క్లుప్తంగా

ప్రణాళికతో చదవాలి



పెదగరువులో విద్యార్థులకు స్టేషనరీ అందజేస్తున్న డాక్టర్ సురేష్‌కుమార్

హుకుంపేట: మండలంలోని పెదగరువు గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష అట్టలు తదితర స్టేషనరీ సామగ్రిని డాక్టర్ వైఎస్సార్–టీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ తెడబారికి సురేష్‌కుమార్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు పొందవచ్చన్నారు. విద్యార్థులు పది పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్ మోడల్ టెస్ట్



గూడెంకొత్తవీధిలో మోడల్‌టెస్ట్‌ను పరిశీలిస్తున్న సీఐ వరప్రసాద్

గూడెంకొత్తవీధి: పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పాలిసెట్ మోడల్ టెస్ట్ ప్రశాంతంగా జరిగిందని సీఐ వరప్రసాద్ చెప్పారు. గూడెం కొత్తవీధి, సీలేరు పోలీసుస్టేషన్ల పరిధిలో పదో తరగతి విద్యార్థులు ఈ పరీక్షల నిర్వహించినట్టు తెలిపారు. పాలిసెట్ పరీక్షపై అవగాహన కోసం నిర్వహించిన ఈ పరీక్షకు విశేష స్పందన వచ్చిందన్నారు. గూడెంకొత్తవీధి, రింతాడ, పెదవలస, దారకొండ, సీలేరు పాఠశాలల్లో నిర్వహించిన ఈ మోడల్ పరీక్షలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నట్టు సీఐ వరప్రసాద్ తెలిపారు.

రేషన్ పంపిణీలో నిర్లక్ష్యం తగదు



పి.కొత్తూరులో రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న తహసీల్దార్ రామకృష్ణ

గూడెంకొత్తవీధి: ఇంటింటికీ రేషన్ పంపిణీలో డీలర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, సకాలంలో పంపిణీ పూర్తిచేయాలని గూడెంకొత్తవీధి తహసీల్దారు రామకృష్ణ అన్నారు. మండలంలోని పి.కొత్తూరు గ్రామంలో ఇంటింటి రేషన్ పంపిణీని బుధవారం ఆయన స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. వీఆర్వో లింగాలు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ పద్మ, సర్పంచ్ అప్పలమ్మ

జి.మాడుగుల: మండలంలో గడుతూరు పంచాయతీ రాళ్లపుట్టు నుంచి గుంజికొండ వరకు నిర్మించనున్న తారురోడ్డు పనులను బుధవారం ఎంపీటీసీ కొర్రా పద్మ, సర్పంచ్ కొండపల్లి అప్పలమ్మ ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రోడ్డు, రవాణా సదుపాయాలు కలుగుతాయన్నారు. పీసా కమిటీ ప్రతినిధులు చంద్రపతి, రాంబాబు, వైస్ సర్పంచ్ చిన్నయ్య, నాయకులు సింహాచలం కోటిబాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సారా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరం



గరుడాపల్లిలో స్థానికులతో మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారులు

హుకుంపేట: మండలంలోని ఉప్ప, ఎగువ గరుడాపల్లి గ్రామాల్లో పాడేరు ఎక్సైజ్ సీఐ ఆచారి బుధవారం పర్యటించారు. గ్రామస్తులతో మాట్లాడి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరమని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. యువత వ్యసనాలకు జోలికి వెళ్లొద్దన్నారు. ఉన్నత చదువులు అభ్యసించాలని సూచించారు. సారాకు దూరంగా ఉంటామని... గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ పాంగి బేసు తదితరులు పాల్గొన్నారు.

జనహితం.. వైఎస్సార్‌సీపీ లక్ష్యం

ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం • మండల కేంద్రాల్లో పార్టీ జెండాల ఆవిష్కరణ • మహానేత వైఎస్సార్‌కు నివాళులు



కేక్ కట్ చేస్తున్న దుంబ్రిగుడ నాయకులు



అనంతగిరిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, పార్టీ శ్రేణులు



పెదబయలులో మహానేత విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



హుకుంపేటలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, నాయకులు

సవాళ్లే సోపానాలుగా.. రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా అవతరించిన వైఎస్సార్ సీపీ 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. మహానేత వైఎస్సార్ ఆశయ సాధనే ధ్యేయంగా.. విలువలు, విశ్వసనీయతతో పార్టీని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేరువ చేశారని అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గ నాయకులు కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాటు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి.. గొప్ప పరిపాలన అందించారన్నారు. ఇప్పుడు ప్రజలతో మమేకమవుతూ వైఎస్సార్ సీపీ విధానం .. ప్రజా పక్షమని చాటి చెబుతున్నారన్నారు.



చింతపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జల్లి సుధాకర్ తదితరులు



రంపచోడవరం అంబేడ్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

హుకుంపేట: మండల అధ్యక్షుడు పాంగి అనిల్ ఆధ్వర్యంలో హుకుంపేటలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ రాజుబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గండేరు చిన సత్యం, అరకు యువజన విభాగం అధ్యక్షుడు రేగం శివరామ్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ యాసిన్, విద్యార్థి రాష్ట్ర కార్యదర్శి భూషణ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొండలరావు, నాయకులు విశ్వేశ్వరరావు, రామకృష్ణ, సింహాచలం పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పి.పరశురామ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ పాల్గొని కేక్ కట్ చేశారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, పంచాడి లలిత, అరకు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఇన్‌చార్జి రేగం చాణుక్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కె.హరి, కార్యదర్శి పి.నరసింగరావు, మండల మాజీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, సర్పంచ్‌లు నాగేశ్వరరావు, శారద, వెంకటరావు, ఎంపీటీసీ వరహాలమ్మ, నాయకులు రాంప్రసాద్, మురళీమోహన్, బురిడి మోహనరావు, గురునాయుడు, దశమి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయ టౌన్): అనంతగిరి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ శెట్టి నీలవేణి ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండా ఎగుర వేసి, కేక్ కట్ చేశారు. పార్టీ మండల అధక్షుడు కొర్రా సూర్యనారాయణ, శెట్టి ఆనంద్, వైస్ ఎంపీపీ జయవర్ధిని, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గంగన్నదొర, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పాగి అప్పారావు, సర్పంచ్‌లు సన్యాసిరావు, సింహాద్రి, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు స్వామి, నాయకులు కృష్ణమూర్తి, రామకృష్ణ, మధుసూదన్, చందు, కృష్ణ పాల్గొన్నారు.

పెదబయలులో..

పెదబయలు: మండల కేంద్రం అంబేడ్కర్ కూడలి వద్ద పార్టీ జెండాను మండల అధ్యక్షుడు మజ్జి చంద్రుబాబు ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి.. వైఎస్సార్ పార్కు వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున జై జగన్ నినాదాలు చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, సందడి కొండబాబు, మాజీ ఎంపీటీసీ పోయిబ కృష్ణారావు, మాజీ సర్పంచ్ పండా సుబ్రహ్మణ్యం, నాయకులు వంతాల అప్పారావు, తెరవాడ వెంకటరావు, పల్టాసింగి ధనరాజ్, అన్నపూర్ణ, రాంనాయుడు, కొండలరావు, పూర్ణయ్య, కరివేప్‌రాజ్ పద్మాకరరావు పాల్గొన్నారు.

చింతపల్లి: చింతపల్లిలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన రాష్ట్ర కార్యదర్శి జల్లి సుధాకర్, నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి, మాజీ ఎంపీపీ వంతల బాబూరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ జల్లి హలియారాణి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిందాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: అంబేడ్కర్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకట లక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్య తదితరులు పార్టీ జెండా ఎగురవేసి, కేక్ కట్ చేశారు. వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పండా రామకృష్ణ దొర, సర్పంచ్‌లు వడగల ప్రసాద్, కోసు రమేష్‌బాబు దొర, మిర్తివాడ ఆనంద్ రెడ్డి, ఉప సర్పంచ్ వీఎం కన్నబాబు, పార్టీ నాయకులు బొబ్బా శేఖర్, కాపారపు రూతు, కారు కోడి పూజ, షేక్ లాలీ, చితుకులయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌పురం: రేఖపల్లి సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగరవేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, జిల్లా అధికార ప్రతినిధి చిక్కల బాలు, రాజుపేట ఉప సర్పంచ్ ముంజువు రాము వడ్డీగూడెం ఉప సర్పంచ్ కోట్ల శ్రీను, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతరావు, మామిడి బాలాజీ, ముత్యాల సుమన్, మడకం కన్నారావు, ముత్యాల రామారావు, బొడ్డు సతీష్, పలివెల పవన్, వరక రాజేంద్ర పాల్గొన్నారు.

కూనవరం: పాత బస్టాండ్‌లో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆవుల మరియాదాస్, గుజ్జాబాబు, డి.గంగాధరరావు, వెంకటరామారావు, ఇంటి పూర్ణానందం, భరత మూర్తి, సర్పంచ్‌లు సున్నం అభిరామ్, తెల్లం నిరోషా, ఉప సర్పంచ్ వెంకన్న, నోముల సత్యనారాయణ పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మారేడుమిల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు, వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్, సర్పంచ్ కొండా జాకబ్, ఉప సర్పంచ్ బొడ్డేటి వీరబాబు, బీసీ సెల్ నాయకుడు బొడ్డేటి గంగరాజు, డివిజన్ ఆర్టీఐ అధ్యక్షుడు గొర్లె అనిల్ ప్రసాద్, నాయకుడు బలుసు మిల్లి చంటి, యూత్ నాయకులు సూర్యగౌడ్, లక్కొండ సతీష్, మురళీ పాల్గొన్నారు.



రేఖపల్లి సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న మాచర్ల గంగయ్య



ముంచంగిపుట్టులో ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

రాజవొమ్మంగి: స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కనిగిరి దుర్గాప్రసాద్, బొడ్డు వెంకటరమణ, నాగులాపల్లి కుశరాజు, అడపా కామేష్, సింగిరెడ్డి రవి, కనిగిరి వీరబాబు, రాంబాబు, విజయరాజు, సత్య, రామలక్ష్మి పాల్గొన్నారు.

రంపచోడవరం(దేవీపట్నం): దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందుకూరుపేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ శిరసం సత్యవేణి, పెద్దబ్బులు, సర్పంచ్ కోసు లక్ష్మణదొర, వైస్‌ఎంపీపీ గారపాటి మురళీ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కందుల బాబ్జి, పోలిశెట్టి శివరామకృష్ణనాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: ప్రజల గుండెల్లో వైఎస్సార్‌సీపీ ఉందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు.మండల కేంద్రంలో బుధవారం 15వ వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పద్మారావు,ఎంపీపీ సీతమ్మ,నేతలు పూలమాలలు వేసి నివాళు అర్పించారు.జై జగన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమం దారితప్పి,సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ,వైఎస్సార్‌సీపీ జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ జగబంధు,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండలరావు,సర్పంచ్‌లు నీలకంఠం,గంగాధర్,ఎంపీటీసీలు సుబ్బలక్ష్మీ, కమల,మండల వైఎస్సార్‌సీపీ నేతలు జయదేవ్,రాంప్రసాద్,సన్యాసిరావు,అప్పరావు,సురేష్,దేవ తదితరులు పాల్గొన్నారు.



కూనవరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



మారేడుమిల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న శ్రేణులు



రాజవొమ్మంగిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఇందుకూరుపేటలో మహానేత విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి అంబులెన్స్

తీరనున్న రోగుల సమస్యలు

సాక్షి ఎఫెక్ట్..

కొయ్యూరు: రాజేంద్రపాలెం ఆరోగ్య కేంద్రానికి భారతీయ న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్(ఎన్‌పీసీఐ) ఇచ్చిన ఏడు అంబులెన్స్‌లలో ఒక దానిని కలెక్టర్ దినేష్‌కుమార్ కేటాయించారు. ఇది మంగళవారం రాత్రి ఆస్పత్రికి చేరుకుంది. రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి అంబులెన్స్ లేక రోగులు పడుతున్న ఇబ్బందులపై జనవరి 21న 'సాక్షి'లో 'సర్కారు వైద్యం దయనీయం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ స్పందించారు. ఇందులో భాగంగా పీహెచ్‌సీకి ఒక అంబులెన్స్‌ను కేటాయించారు. గత నెలలో సోనుసూద్ రెండు అంబులెన్స్‌లను మన్యానికి అందజేశారు. అయితే అవి చిన్నవిగా ఉండడం, ఒకరికి మించి పట్టే అవకాశం లేకపోవడంతో రాజేంద్రపాలెంకు కేటాయించినా, దానిని చివరి నిమిషంలో నిలిపివేశారు. అదే సమయంలో కలెక్టర్ దినేష్‌కుమార్ రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి విధిగా అంబులెన్స్ ఉండాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. దీంతో ఎన్‌పీసీఐ అందజేసిన వాటిలో ఒక దానిని రాజేంద్రపాలెంకు ఇచ్చారు.108 వాహనం మండలానికి ఉన్నా అది నర్సీపట్నం ఆస్పత్రి సేవలకు వెళ్లినపుడు ఇక్కడ మండల పరిధిలోని ప్రజలకు సేవల కోసం వాహనం ఉండడం లేదు. రోగులు ఆటోలు లేక ద్విచక్రవాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రస్తుతం రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి అంబులెన్స్ అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కారమార్గం చూపిన 'సాక్షి'కి, స్పందించిన కలెక్టర్ దినేష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



రాజేంద్రపాలెం ఆరోగ్య కేంద్రానికి చేరిన అంబులెన్స్

సమయపాలన తప్పనిసరి



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం రింతాడ, సంకాడ గ్రామ సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. రింతాడ సచివాలయ తనిఖీలో కొందరు ఉద్యోగులు హాజరుకానట్టు గుర్తించామన్నారు. సంకాడలో సంపద కేంద్రాలను తనిఖీ అనంతరం గ్రామస్తులకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి, పలు సూచనలిచ్చారు. ఈవోపీఆర్డీ పాపారావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిరీషాదేవి తక్షణమే రాజీనామా చేయాలి

జి.మాడుగుల: ఏజెన్సీలో గిరిజనేతరులకు పక్కా గృహాల నిర్మాణానికి ఏర్పాటుకు వెలుసులబాటు కల్పించాలని శాసన సభలో కోరిన ఎమ్మెల్యే శిరీషదేవి తక్షణం రాజీనామా చేయాలని డీఎల్‌వో రాష్ట్ర నాయకులు కొండపల్లి కాంతారావు, కొర్రా మార్క్‌రాజు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేసి మిమ్మల్ని నమ్మి గద్దెనెక్కిస్తే ఆదివాసుల మనోభావాలను దెబ్బతీస్తారా ?అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరుల పోరాటాల ఫలితంగా ఏర్పడిన చట్టాలను నిర్వీర్యం చేయటానికి ప్రయత్నం చేస్తే ఆదివాసీ జనం క్షమించరని వారు హెచ్చరించారు.

గిరిజన హక్కులకు వ్యతిరేకంగా మాట్లాడడం తగదు

ముంచంగిపుట్టు: గిరిజనుల హక్కులను కాలరాసే విధంగా రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషా దేవి మాట్లాడడం తగదని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు అన్నారు. గిరిజనేతరులకు అనుకూలంగా,గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో శిరీషా దేవి మాట్లాడడంపై బుధవారం ఆయన ఖండించారు.వెంటనే ఎమ్మెల్యే శిరీషాదేవి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని,లేని పక్షంలో భవిష్యత్తులో జరిగే పోరాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.



డీఎల్‌వో రాష్ట్ర నాయకుడు కాంతారావు



వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మారావు



కొర్రా మార్క్‌రాజు

రాజన్న విగ్రహం ముసుగు తొలగింపులో ఎందుకింత నిర్లక్ష్యం

పెదబయలు: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సందర్భంగా మండల కేంద్రం పెదబయలులో గల రాజన్న విగ్రహానికి వేసిన ముసుగు తొలగింపులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని వైఎస్సార్‌సీపీ స్థానిక నేతలు మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా విగ్రహానికి ఉన్న ముసుగును తొలగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే విగ్రహాలకు వేసిన ముసుగును స్థానిక రెవెన్యూ అధికారులు తొలగించాల్సి ఉండగా ఎందుకు ఇప్పటి వరకు తొలగించలేదని పార్టీ మండల అధ్యక్షుడు మజ్జి చంద్రుబాబు, సందడి కొండబాబు, జర్సింగి సూర్యనారాయణ అధికారుల తీరుపై మండిపడ్డారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

పాడేరు రూరల్: మండలంలో డి.గొందురూ గ్రామంలో ఆర్‌వైఎస్ఎస్, వాసవ్ సంస్థల ఆధ్వర్యంలో బుధవారం కాఫీ రైతులకు యాజమాన్య సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు.ఆర్‌వైఎస్ఎస్ సంస్థ ప్రతినిధి రవీంద్ర మాట్లాడుతు కాఫీ రైతులు నూతన యాజమాన్య పద్ధతుల ద్వారా సాగు చేస్తే మరింత ఉపయోగాలు పొందవచ్చన్నారు, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కాఫీ తోటల సంరక్షణ, తోటల్లో ఎండుకొమ్మలు తొలగించడం, మంటల అదుపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సబల్ ప్రాజెక్టు ద్వారా కాఫీ సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. రైతులందరూ ఇటువంటి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాఫీ లైజన్ వర్కర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

సర్వేలు వేగవంతం చేయాలి



వర్మీకంపోస్టు యూనిట్‌లను పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రేమ్‌సాగర్

దుంబ్రిగుడ: గసభ, సొవ్వా, సాగర గ్రామ సచివాలయాలను ఎంపీడీవో ప్రేమ్‌సాగర్ సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. సొవ్వా గ్రామంలో నిర్మించిన వర్మీకంపోస్టు షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేలను వేగవంతం చేయాలని సచివాలయ ఉద్యోగులను కోరారు. పంచాయతీ కార్యదర్శి సుధా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శోభాయాత్ర

ఎటపాక: శ్రీఅష్టలక్ష్మి పీఠం ఆధ్వర్యంలో ఉష్ణగుండాల వద్ద నిర్వహిస్తున్న 23వ శ్రీఅష్టలక్ష్మి యాగం బుధవారం వైభవంగా ప్రారంభమైంది. పీతాంబరం రఘునాథాచార్య స్వామి నేతృత్వంలో సరిహద్దున ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాద్రి శాంతినగర్ నుంచి శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారికి మహిళలు హారతులతో స్వాగతం పలికారు.కోలాట నృత్యాలతో శోభాయాత్ర నిర్వహించారు.

ఉబ్బెంగుల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

ముంచంగిపుట్టు: సుదీర్ఘ పోరాటంతో ఉబ్బెంగుల రహదారికి మోక్షం కలిగిందని సర్పంచ్ కె.త్రినాథ్ అన్నారు.మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ ఉబ్బెంగులకు పీఎం జన్‌మన్ ద్వారా రూ.1.94 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 2కిలో మీటర్ల నూతన రహదారి పనులకు బుధవారం సర్పంచ్ త్రినాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా పనులు చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్యం, వైఎస్సార్‌సీపీ నేత సాధురాం తదితరులు పాల్గొన్నారు.



ఉబ్బెంగుల రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ త్రినాథ్